ఈజీఎస్ పనులను పరిశీలిస్తున్న రాష్ట్రస్థాయి ప్రత్యేక పరిశీలకుడు రాజారావు

పని ప్రదేశాల్లో మౌలిక వసతులు కల్పించాలి

ఈజీఎస్ రాష్ట్రస్థాయి ప్రత్యేక పరిశీలకుడు, ఎస్ఆర్‌డీఎస్ రాజారావు

మహబూబాబాద్, మే 16: ఈజీఎస్ పనులు చేసే ప్రాంతాల్లో అన్ని రకాల మౌలిక వసతులు కల్పించాలని రాష్ట్రస్థాయి ప్రత్యేక పరిశీలకుడు, ఎస్ఆర్‌డీఎస్ రాజారావు అన్నారు. గురువారం మహబూబాబాద్ మండలంలోని గడ్డిగూడెం తండా, మరిపెడ మండలం బాల్యతండా గ్రామ పంచాయతీల్లో జరిగిన ఎంజీఎన్‌ఆర్‌ఈజీఎస్ పనులను ఆయన పరిశీలించారు. అనంతరం ఐడీవోసీలోని కలెక్టర్ కార్యాలయంలో అదనపు కలెక్టర్(స్థానిక సంస్థలు) లెనిన్ వత్సవ్ టొప్పో అధ్యక్షతన ఈజీఎస్ పనులపై ఆయన సమీక్ష సమావేశం నిర్వహించి మాట్లాడారు. ఈజీఎస్ ప్రతి కూలీకి రూ.300 పడేవిధంగా పనులు నిర్వహించాలన్నారు. అడిషనల్ కలెక్టర్ లెనిన్ వత్సవ్ టొప్పో మాట్లాడుతూ ప్రతి ఎంపీడీవో గ్రామస్థాయిలో ఎంజీఎన్‌ఆర్‌ఈజీఎస్ పారామీటర్లపై ప్రణాళికలు సిద్ధం చేసుకొని కూలీలకు గరిష్ట వేతనం పడేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈజీఎస్ పని ప్రదేశంలో కొలతలతో ముందస్తుంగా మార్కింగ్ చేసి పని చేయాలని జడ్పీసీఈవో సూచించారు. ఈజీఎస్‌లో నిర్మించిన సెగ్రిగేషన్ షెడ్‌లను పూర్తిస్థాయిలో ఉపయోగంలోకి తీసుకురావాలని డీపీవో హరిప్రసాద్ తెలిపారు. సమావేశంలో అడిషనల్ డీఆర్డీవో శాంతకుమారి, అంబుడ్స్ పర్సన్ ఆదేం, అబేద్ ఖాన్, ఎంపీడీవోలు, ఎంపీవోలు, ఏపీవోలు, ఈసీలు, సాంకేతిక సహాయకులు, డీఆర్డీఏ సిబ్బంది పాల్గొన్నారు.

ఎంపీడీవో మంగమ్మకు వినతిపత్రం ఇస్తున్న సీపీఎం నాయకులు

రోడ్డు కింద మిషన్ భగీరథ పైపులైన్ తొలగించాలి

గార్ల, మే 16: గార్ల నుంచి చిన్నబంజర తండా వరకు కొత్తగా నిర్మిస్తున్న బీటీ రోడ్డు కింద మిషన్ భగీరథ పైపులైన్ నిర్మాణం తొలగించి, ఈ ప్రాంతం ప్రజలకు భవిష్యత్‌లో తాగునీటి ఇబ్బందులు రాకుండా చూడాలని సీపీఎం నాయకులు ఎంపీ డీవో, ఎంపీపీకి గురువారం వినతిపత్రం అందజేశారు. మిషన్ భగీరథ పైపులైన్‌ను రోడ్డు పక్క నుంచి తీయాలని ఆందోళన చేశారు. కార్యక్రమంలో కందునూరి శ్రీనివాస్, భూక్యా హరినాయక్, వంగూరి వెంకటేశ్వర్లు, ఇమ్మడి గోవింద్ పాల్గొన్నారు.

బహిరంగ ప్రకటన

ఇందుమూలముగా సమస్త ప్రజలకు తెలియజేయునది ఏమనగా మహబూబాబాద్ జిల్లా, కేసముద్రం మండలం, కేసముద్రం స్టేషన్, కిష్టాపురం గ్రామ కాపురస్తులుగు శ్రీమతి గండికోట స్వరూప, భర్త: చిన్న, నివాసం: గ్రామము కేసముద్రం స్టేషన్, కిష్టాపురం, మండలం కేసముద్రం, జిల్లా: మహబూబాబాద్ వీరు శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్ మహబూబాబాద్ బ్రాంచీ వారిని ఋణ సదుపాయం పొందుటకు హామీగా ఈ దిగువ షెడ్యూల్ ఆస్తిని తమ రిజిష్టర్ విక్రయ దస్తావేజు నెం. 7687/2016, తేది: 09-12-2016 మహబూబాబాద్ సబ్ రిజిస్ట్రార్ వారి సమక్షములో రిజిష్టర్ కాబడిన దాని ద్వారా సంక్రమించిన ఆస్తిని హామీగా ప్రతిపాదించగా సదరు శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్ వారు తమ సమ్మతిని తెలిపియున్నారు. సదరు షెడ్యూల్ ఆస్తి విషయమై గాని సదరు ఋణ సదుపాయం విషయమైగాని ఎవరికేని ఎలాంటి అభ్యంతరములు ఉన్నచో ఈ ప్రకటన వెలువడిన (7) దినములలో తగు ఆధారములతో ఈ దిగువ తెలిపిన అడ్రస్ యందు సంప్రదించగలరు. లేని యెడల ఎలాంటి అభ్యంతరములు లేవని తలచి సదరు ఋణ సదుపాయ విషయమై పై కంపెనీ వారు తదుపరి చర్యలు గైకొందురు. గడువు తర్వాత వచ్చిన అభ్యంతరములు పరిగణలోకి తీసుకోబడవు.

షెడ్యూలు ఆస్తి: మహబూబాబాద్ జిల్లా, కేసముద్రం మండలం, కేసముద్రం స్టేషన్ గ్రామపంచాయితి పరిధిలోని సర్వే నెం. 229/C, విస్తీర్ణం 100.00 చ.గ.ల సమము 83.61 చ.మీ.ల గల దానికి హద్దులు: తూర్పు: వీరన్న గారి స్థలము, పడమర: ఆలకుంట్ల వీరస్వామి గారి స్థలము, ఉత్తరం: ఎస్.ఆర్. ఎస్పీ కాలువ, దక్షిణం: 12 ఫీట్ల ప్రపోజుడు రోడ్డు.

తేది. 16-05-2024

ఇట్లు: **బి. ఆనంద్ కుమార్,** అడ్వకేట్, మహబూబాబాద్, 506 101, Cell: 9440241819.

బహిరంగ ప్రకటన

ఇందుమూలముగా సమస్త ప్రజలకు తెలియజేయునది ఏమనగా మహబూబాబాద్ జిల్లా, మహబూబాబాద్ మండలం, మహబూబాబాద్ మున్సిపల్ కాపురస్తులుగు శ్రీ షేక్ గులాం దస్తగిరి, తండ్రి: సలీం, నివాసం: గ్రామము కంబాలపల్లి మండలం మహబూబాబాద్ జిల్లా, మహబూబాబాద్ వీరు శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్ మహబూబాబాద్ బ్రాంచీ వారిని ఋణ సదుపాయం పొందుటకు హామీగా ఈ దిగువ షెడ్యూల్ ఆస్తిని తమ రిజిష్టర్ విక్రయ దస్తావేజు నెం. 3020/2014, తేది: 01-07-2014 మహబూబాబాద్ సబ్ రిజిస్ట్రార్ వారి సమక్షములో రిజిష్టర్ కాబడిన దాని ద్వారా సంక్రమించిన ఆస్తిని హామీగా ప్రతిపాదించగా సదరు శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్ వారు తమ సమ్మతిని తెలిపియున్నారు. సదరు షెడ్యూల్ ఆస్తి విషయమై గాని సదరు ఋణ సదుపాయ విషయమైగాని ఎవరికేని ఎలాంటి అభ్యంతరములు ఉన్నచో ఈ ప్రకటన వెలువడిన (5) దినములలో తగు ఆధారములతో ఈ దిగువ తెలిపిన అడ్రస్ యందు సంప్రదించగలరు. లేని యెడల ఎలాంటి అభ్యంతరములు లేవని తలచి సదరు ఋణ సదుపాయ విషయమై పై కంపెనీ వారు తదుపరి చర్యలు గైకొందురు. గడువు తర్వాత వచ్చిన అభ్యంతరములు పరిగణలోకి తీసుకోబడవు.

షెడ్యూలు ఆస్తి: మహబూబాబాద్ జిల్లా, మహబూబాబాద్ మండలం, మహబూబాబాద్ మున్సిపల్ పరిధిలోని సర్వే నెం. 565/2, 565/3, 565/4, 566/3/2, 566/1, 566/1/A, 566/1/B, ప్లాట్ నెం. 12, విస్తీర్ణం: 194.35 చ.గ.ల సమము 162.50 చ.మీ.ల గల దానికి హద్దులు: తూర్పు: ప్లాట్ నెం. 11లోని స్థలం, పడమర: ప్లాట్ నెం. 25లోని స్థలం, ఉత్తరం: 60 ఫీట్ల ప్రపోజుడు రోడ్డు, దక్షిణం: ప్లాట్ నెం.లు 13 & 24 లలోని స్థలం.

తేది. 16-05-2024

ఇట్లు: **బి. ఆనంద్ కుమార్,** అడ్వకేట్, మహబూబాబాద్, 506 101, Cell: 9440241819.

బహిరంగ ప్రకటన

ఇందుమూలముగా సమస్త ప్రజలకు తెలియజేయునది ఏమనగా మహబూబాబాద్ జిల్లా, డోర్నకల్ మండలం, గన్యతండ గొల్లపర్ల కాపురస్తులుగు శ్రీమతి బోజ ఇశ్రర్య @ బానోత్ ఇశ్రర్య, భర్త: క్రాంతి కుమార్, నివాసం: గ్రామము గన్యతండ, గొల్లపర్ల, మండలం డోర్నకల్ జిల్లా. మహబూబాబాద్ వీరు శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్ మహబూబాబాద్ బ్రాంచీ వారిని ఋణ సదుపాయం పొందుటకు హామీగా ఈ దిగువ షెడ్యూల్ ఆస్తిని తమ రిజిష్టర్ విక్రయ దస్తావేజు నెం. 6925/2023, తేది: 01-06-2023 మహబూబాబాద్ సబ్ రిజిస్ట్రార్ వారి సమక్షములో రిజిష్టర్ కాబడిన దాని ద్వారా సంక్రమించిన ఆస్తిని హామీగా ప్రతిపాదించగా సదరు శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్ వారు తమ సమ్మతిని తెలిపియున్నారు. సదరు షెడ్యూల్ ఆస్తి విషయమై గాని సదరు ఋణ సదుపాయ విషయమైగాని ఎవరికేని ఎలాంటి అభ్యంతరములు ఉన్నచో ఈ ప్రకటన వెలువడిన (5) దినములలో తగు ఆధారములతో ఈ దిగువ తెలిపిన అడ్రస్ యందు సంప్రదించగలరు. లేని యెడల ఎలాంటి అభ్యంతరములు లేవని తలచి సదరు ఋణ సదుపాయ విషయమై పై కంపెనీ వారు తదుపరి చర్యలు గైకొందురు. గడువు తర్వాత వచ్చిన అభ్యంతరములు పరిగణలోకి తీసుకోబడవు.

షెడ్యూలు ఆస్తి: మహబూబాబాద్ జిల్లా, మహబూబాబాద్ మండలం, మహబూబాబాద్ మున్సిపల్ పరిధిలోని ఇ.నెం. 7-1-1/1/C (Part), విస్తీర్ణం 204.00 చ.గ.లు సమము 170.56 చ.మీ.లు (సాలర్ తండ) గల దానికి హద్దులు: తూర్పు: మున్సిపల్ రోడ్డు, పడమర: అంగోత్ శంకర్ గారి గృహము, ఉత్తరం: భూక్య సురేశ్ గారి స్థలం, దక్షిణం: అమ్మినవారి గృహం.

తేది. 16-05-2024

ఇట్లు: **బి. ఆనంద్ కుమార్,** అడ్వకేట్, మహబూబాబాద్, 506 101, Cell: 9440241819.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

CHANGE OF NAME

I, **KATTA VANI** (New Name), previously called **ANITHA BETHI** (Old Name), and residing at H.No. 2-10-893/302, 4th Floor, PJR Towers, SBH Colony, Near: Telanganga Chowrasta, Waddepally, Hanamkonda, Hanumakonda Dist.- 506370, T.S., India, and solemnly declare.

CHANGE OF NAME

I, **GUNJALA LAXMI** (New Name), previously called **SREELAKSHMI K** (Old Name), and residing at H.No. 2-4-1206/6/A, Vidyanagar, Hanamkonda Mandal, Hanumakonda Dist.-506001, T.S., India, and solemnly declare.

CHANGE OF NAME

I, **KATTA VENKATESWER REDDY, S/o. KATTA INDRASENA REDDY** (New Name), previously called **K VENKATESHWARA REDDY** (Old Name), and R/o. H.No. 2-10-893/302, 4th Floor, PJR Towers, SBH Colony, Near: Telanganga Chowrasta, Waddepally, Hanamkonda, Hanumakonda Dist.- 506370, T.S., India. and solemnly declare. **both are same.**

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే

4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే

ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే

ప్రకటనల విభాగం : 9182777552

HANAMKONDA 9182777563 9182777618

WARANAGAL 9182777556 9182777557

JAYASHANKAR BHUPALPALLY - 9182777559

MULUGU - 9182777135

MAHABUBABAD - 9182777554

JANGAON - 9182777565

ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయాలి

కలెక్టర్ అద్వైత్‌కుమార్ సింగ్



ధాన్యం కొనుగోళ్లపై సమీక్షిస్తున్న కలెక్టర్ అద్వైత్‌కుమార్ సింగ్

మహబూబాబాద్, మే 16: ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయాలని సంబంధిత అధికారులను కలెక్టర్ అద్వైత్‌కుమార్ సింగ్ ఆదేశించారు. గురువారం ఐడీవోసీలోని కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్లు లెనిన్ వత్సవ్ టొప్పో, ఎం డేవిడ్‌తో కలిసి ధాన్యం కొనుగోళ్లపై అధికారులతో సమీక్షించారు. 2023-24 రబీ సీజన్‌లో జిల్లాలో మొత్తం 192 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేశామని, అందులో 102 కేంద్రాల ద్వారా 4,909 మంది రైతుల నుంచి ధాన్యం సేకరించినట్లు పేర్కొన్నారు. ఇప్పటి వరకు 24,658 మెట్రిక్ టన్నులు సేకరించామని, సదరు ధాన్యం విలువ రూ. 54.27 కోట్లు ఉంటుందన్నారు. తూకం వేసిన ధాన్యాన్ని సంబంధిత మిల్లర్లకు రవాణా చేసేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించామన్నారు. వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా ధాన్యాన్ని తడవకుండా టార్పాలిన్లు ఉపయోగించాలన్నారు. తగినన్ని లారీలు ఏర్పాటు చేసి ధాన్యాన్ని సేకరించేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ఖరీఫ్ 2023-24 సంబంధించిన ధాన్యం మిల్లుల ద్వారా బియ్యం త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. సమావేశంలో మహబూబాబాద్, తొర్రూరు ఆర్డీవో అలివేలు, నర్సింహారావు, డీఎం సివిల్ సప్లై కృష్ణవేణి, డీసీవో వెంకటేశ్వర్లు, డీఎస్‌వో రాజేందర్, డీఈవో అభిమన్యు, మెప్మా విజయ, ఐకేపీ నళిని, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

'ఇంటర్ సప్లిమెంటలీ'కి పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలి

ఇంటర్మీడియట్ సప్లిమెంటరీ పరీక్షల నిర్వహణకు అధికారులు అన్ని ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్ ఆదేశించారు. గురువారం ఐడీవోసీలోని కలెక్టర్ సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్లు లెనిన్ వత్సవ్ టొప్పో, ఎం డేవిడ్‌తో కలిసి ఇంటర్మీడియట్ పరీక్షల నిర్వహణపై విద్య, రెవెన్యూ, వైద్య, పోలీస్, పంచాయతీ, మున్సిపల్, విద్యుత్, పోస్టల్, ఆర్టీసీ శాఖల అధికారులతో కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈ నెల 24 నుంచి జూన్ ఒకటి వరకు ఇంటర్మీడియట్ సప్లిమెంటరీ పరీక్షలు జరుగనున్నాయని తెలిపారు. మొదటి సంవత్సరం పరీక్షలు ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు, ద్వితీయ సంవత్సరం పరీక్షలు మధ్యాహ్నం 2.30 నుంచి సాయంత్రం 5 గంటల వరకు జరుగుతాయన్నారు. పరీక్ష కేంద్రాల పరిధిలో జిరాక్స్ సెంటర్లను మూసివేయడంతో పాటు 144 సెక్షన్ అమల్లో ఉంటుందని పేర్కొన్నారు. విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా సంబంధిత అధికారులు చూడాలని ఆదేశించారు. మొత్తం 4,679 మంది విద్యార్థులకు 16 కేంద్రాలను ఏర్పాటు చేశారని, పరీక్ష కేంద్రాల్లోకి సెల్‌ఫోన్లు అనుమతి లేదన్నారు. ఆర్టీసీ సర్వీసులు పరీక్షల సమయానికి అనుకూలంగా నడపాలన్నారు. సమావేశంలో ఇంటర్మీయట్ అధికారి సత్యనారాయణ, డీఈవో రామారావు, ఆర్టీసీ డీఎం శివప్రసాద్, డిప్యూటీ డీఎంహెచ్‌వో అంబరీష, పోలీస్, పంచాయతీ, మున్సిపల్, విద్యుత్, పోస్టల్ అధికారులు పాల్గొన్నారు.

ప్రభుత్వ స్థలంలో ఇంటి నిర్మాణాన్ని నిలిపివేయాలి

- అక్రమంగా పట్టా చేయించున్న వారిపై చర్యలు తీసుకోవాలి
- తహసీల్దార్‌కు రామన్నగూడెం గ్రామస్తుల వినతి

తహసీల్దార్ రాజుకు వినతిపత్రం అందిస్తున్న గ్రామస్తులు

నెల్లికుదురు, మే 16 : అక్రమంగా ప్రభుత్వ భూమిని పట్టా చేయించుకొని సంబంధిత స్థలంలో ఇల్లు నిర్మిస్తున్న వ్యక్తిపై చర్యలు తీసుకోవాలని రామన్నగూడెం గ్రామస్తులు బండి సోమయ్య, మైస రాములు, అంజయ్య సంబంధిత అధికారులను కోరారు. గురువారం స్థానిక తహసీల్దార్ రాజుకు వినతిపత్రం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ.. మండలంలోని రామన్నగూడెంలో సర్వే నంబర్ 62లో 1998 సంవత్సరంలో గ్రామస్తులకు ఇంటి స్థలాలకు ప్రభుత్వం పట్టాలు ఇచ్చింది. కానీ పొజిషన్ చేపించిన కారణంగా లబ్ధిదారులు ఇళ్లు నిర్మించుకోలేకపోయమన్నారు. ఆ సర్వే నంబర్ 62లోని భూమిని గ్రామానికి చెందిన పాశం భాగ్యమ్మ అక్రమంగా ఆక్రమించుకొని పట్టా చేయించుకున్నదని, ఆ స్థలంలో ఇల్లు నిర్మించేందుకు ప్రయత్నిస్తున్నదని తెలిపారు. అక్రమ పట్టాను రద్దు చేసి ఇంటి నిర్మాణాన్ని నిలిపివేసి లబ్ధిదారులకు న్యాయం చేయాలని గ్రామస్తులు కోరారు. వినతిపత్రం ఇచ్చిన వారిలో గ్రామస్తులు మైస అంజయ్య, సీహెచ్ వీరస్వామి, జీ భిక్షపతి, వెంకటయ్య పాల్గొన్నారు.

ఐటీఐలో ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

మహబూబాబాద్ రూరల్, మే 16: జిల్లా పరిధిలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ ఐటీఐల్లో 2024-25 విద్యా సంవత్సరానికి ప్రవేశం పొందుటకు జూన్ 10 వరకు అర్హులు ఆన్‌లైన్‌లో అప్లై చేసుకోవాలని ప్రభుత్వ ఐటీఐ కళాశాల ప్రిన్సిపాల్ వీ రాధాకృష్ణన్ ఒక ప్రకటనలో తెలిపారు. 14 ఏండ్లు నిండి పదో తరగతి పాసైన వారు వెబ్‌సైట్ ద్వారా ఒరిజినల్ సర్టిపికెట్లను అప్లై చేయాలన్నారు. సీట్ల భర్తీ అభ్యర్థుల మెరిట్, రిజర్వేషన్ ఆధారంగా అడ్మిషన్లు ఇస్తారని, ఆసక్తి ఉన్న వారు దరఖాస్తు చేసుకొని అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. మరిన్ని వివరాల కోసం ప్రభుత్వ ఐటీఐ కళాశాలలో సంప్రదించాలని సూచించారు.

ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అడ్మిషన్లు ప్రారంభం

తొర్రూరు, మే 16: ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 2024-25 విద్యా సంవత్సరానికి దోస్తు విధానంలో అడ్మిషన్లు ప్రారంభమయ్యాయని కళాశాల ప్రిన్సిపాల్ బీ రాములు తెలిపారు. గురువారం కళాశాలలో నిర్వహించిన సమావేశంలో ఆయన వివరాలు వెల్లడించారు. కళాశాలలో బీఎస్సీ డైరీ, బీఎస్సీ సెరికల్చర్, జనరల్, కంప్యూటర్, బీకాం కంప్యూటర్, బీఎస్సీ ఫిజికల్ సైన్స్‌లో అడ్మిషన్లు జరుగుతున్నాయన్నారు. కళాశాలలో ఉచితంగా దోస్తు ఆన్‌లైన్ నమోదు చేస్తామని, విద్యార్థులు పదోతరగతి, ఇంటర్మీడియట్ మెమో, కులం, ఆదాయ ధ్రువీకరణ పత్రాలు, ఆధార్, రెండు పాస్‌పోర్ట్ సైజ్ ఫొటోలు, ఆధార్‌కార్డుకు అనుసంధానమైన ఫోన్ నంబర్, ఇంటర్మీడియట్ వరకు బోనఫైడ్ సర్టిఫికెట్లు వెంట తెచ్చుకోవాలన్నారు. కళాశాల దోస్తు సమన్వయకర్త సునీత నంబర్ 9989749066ను సంప్రదించాలన్నారు.

ఇంటర్‌లో అడ్మిషన్లు తీసుకోవాలి

నర్సింహులపేట, మే 16: మండల కేంద్రంలోని తెలంగాణ మోడల్ స్కూల్‌లో ఇంటర్మీడియట్ ప్రవేశం కోసం అడ్మిషన్లు తీసుకోవాలని ప్రిన్సిపాల్ అనందబాబు గురువారం తెలిపారు. 2024-2025 సంవత్సరం కోసం ఈ నెల 25 వరకు దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఆంగ్ల మాధ్యమంలో ఉత్తమ బోధన, ఫలితాలు, ఇంటర్ విద్యార్థినులకు హాస్టల్ వసతి, ఉచిత పుస్తకాలు, యూనిఫామ్, సాంస్కృతిక కార్యక్రమాల్లో తీర్చిదిద్దనున్నట్లు తెలిపారు. సైన్స్ ల్యాబ్ AI, ప్రొజెక్టర్, కంప్యూటర్ సదుపాయం ఉందన్నారు. వెబ్‌సైట్ www. tsmodelschools.com లో ఈనెల 25 వరకు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

విద్యుదాఘాతంతో ఎద్దు మృతి

కేసముద్రం, మే16: మండలంలోని రంగాపురం గ్రామానికి చెందిన రైతు అంకూస్ అలీ ఎద్దు గురువారం విద్యుదాఘాతంతో మృతి చెందింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. ఇటీవల వర్షం పడడంతో అలీ నాగలితో దుక్కి దున్నాడు. తర్వాత ఇంటికి వస్తుండగా ప్రమాద వశాత్తు ట్రాన్స్‌ఫార్మర్‌కు వెళ్లాడుతున్న విద్యుత్ తీగ తగిలి ఎద్దు అక్కడికక్కడే మృతి చెందింది. రూ.60వేల నష్టం వాటిల్లినట్లు బాధిత రైతు తెలిపాడు.

ఘర్షణలో ముగ్గురికి గాయాలు

దంతాలపల్లి, మే 16: భూతగాదా ఘర్షణలో ముగ్గురికి గాయాలైన ఘటన మండలంలోని కుమ్మరికుంట్లలో జరిగింది. బాధితుల కథనం ప్రకారం.. గ్రామానికి చెందిన కారుపోతుల కృష్ణయ్య, కారుపోతుల సోమయ్యకు భూమి విషయంలో కొంత కాలంగా గొడవ జరుగుతున్నది. గురువారం కృష్ణయ్య భార్య వెంకటమ్మ, తమ్ముడి కుమారుడు నర్సయ్య భూమి వద్దకు వెళ్లగా, అప్పటికే సోమయ్య కుటుంబ సభ్యులు అక్కడ ఉన్నారు. దీంతో ఇరువురి మధ్య ఘర్షణ జరగడంతో కృష్ణయ్య, వెంకటమ్మ, నర్సయ్యకు గాయాలు కాగా, స్థానిక ప్రభుత్వ దవాఖానకు తరలించారు. ఈ విషయంపై ఇరువర్గాల వారు పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు తెలిసింది.

శ్రీరాములు చిత్రపటం వద్ద నివానివాళులర్పిస్తున్న పార్టీ నాయకులు

విచ్ఛిన్నకర రాజకీయ భావాలను తుదముట్టించాలి

మహబూబాబాద్ రూరల్, మే 16: కులం, మతం పేరుతో ప్రజల మధ్య చిచ్చు పెట్టే విచ్ఛిన్నకర రాజకీయ భావాలను తుద ముట్టించాలని సీపీఐ ఎంఎల్ మాస్‌లైన్ ప్రజాపంథా జిల్లా సహాయ కార్యదర్శి కొత్తపల్లి రవి అన్నారు. గురువారం పట్టణంలోని పార్టీ కార్యాలయంలో భోగా శ్రీరాములు 21వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా రవి మాట్లాడుతూ ఉన్నత విద్యావంతుడైన శ్రీరాములు నిరుపేదల సమస్యలపై పోరాడి పేదలకు అండగా నిలిచారని, నేటి యువత ఆయనని స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పైండ్ల యాకయ్య, సత్యం, రాజు, మల్లయ్య, వెంకట్ పాల్గొన్నారు.

చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి

- న్యాయ సేవాధికార సంస్థను వినియోగించుకోవాలి
- తొర్రూరు సివిల్ కోర్టు జడ్జి సరిత

చట్టాలపై ప్రజలకు అవగాహన కల్పిస్తున్న జడ్జి సరిత

నెల్లికుదురు, మే 16: అన్నదమ్ములు భూపంపకాలు చేసకొన్న వెంటనే రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని తొర్రూరు సివిల్ కోర్టు జడ్జి, మండల న్యాయ సేవాసంస్థ చైర్మన్ మట్ట సరిత సూచించారు. గురువారం మండల పరిధి కాచికల్ గ్రామంలోని గ్రామపంచాయతీ వద్ద మండల న్యాయ సేవాధికార సంస్థ తొర్రూరు ఆధ్వర్యంలో న్యాయ విజ్ఞాన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా జడ్జి మాట్లాడుతూ.. ప్రజలకు ఎలాంటి న్యాయపరమైన సమస్యలున్నా న్యాయ సేవాధికార సంస్థను సంప్రదించి న్యాయం పొందవచ్చన్నారు. రైతులు విత్తనాలను కొనుగోలు చేసినప్పుడు రశీదు తీసుకోవాలని, గుప్పెడు విత్తనాలు, ప్యాకెట్‌ను రశీదుతో కలిపి భద్రపర్చుకోవాలన్నారు. నాటిన విత్తనాలు నకిలీవైతే కోర్టులో సంబంధిత ఆధారాలతో కేసు వేసి న్యాయం పొందవచ్చని సూచించారు. తీసుకున్న రుణాలను క్రమం తప్పకుండా చెల్లిస్తే లబ్ధిదారుడికి సంబంధిత సంస్థ ద్వారా లాభం జరుగుతుందనే విషయాన్ని ప్రతి ఒక్కరూ గుర్తుంచుకోవాలన్నారు. పంట ఉత్పత్తులను సీసీఏకు విక్రయించి ఆర్థికంగా లాభం పొందాలని చెప్పారు. అనవసరమైన తగాదాలకు పోయి కేసుల పాలు కావొద్దని, బంగారు భవిష్యత్‌ను పాడు చేసుకోవద్దని సూచించారు. ప్రతి ఒక్కరూ చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని సూచించారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ ఘనపురం రామకృష్ణ, ఎస్సై కే క్రాంతికిరణ్, మండల వ్యవసాయ అధికారి నెలకుర్తి రవీందర్‌రెడ్డి, న్యాయవాదులు బండపల్లి వెంకన్న, మైలపాక అశోక్, గంపల ప్రవీణ్, కోర్టు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

సమాజ భాగస్వామ్యంతోనే 'డెంగీ' నిర్మూలన

డీఎంహెచ్‌వో కళావతిబాయి

కార్యక్రమంలో మాట్లాడుతున్న డీఎంహెచ్‌వో కళావతిబాయి

మహబూబాబాద్, మే 16: సమాజ భాగస్వామ్యంతో డెంగీ వ్యాధిని పూర్తిగా నివారించేందుకు కృషి చేయాలని డీఎంహెచ్‌వో కళావతిబాయి వైద్యాధికారులకు సూచించారు. గురువారం జాతీయ డెంగీ వ్యాధి నిర్మూలన దినోత్సవం సందర్భంగా మహబూబాబాద్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఇది మానవ ప్రేరేపిత వ్యాధి అని, నియంత్రణ అవసరమన్నారు. ప్రతి ఒక్కరూ దోమలు వృద్ధి చెందకుండా చూసుకోవాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. కార్యక్రమంలో ప్రోగ్రాం అధికారి నాగేశ్వర్‌రావు, వైద్యులు రాంబాబు, విజయ్‌కుమార్, శివ, జిల్లా డిప్యూటీ మాస్ మీడియా అధికారి కొప్పు ప్రసాద్, ఇన్‌చార్జి డీపీహెచ్‌ఎన్‌వో మంగమ్మ, ఆరోగ్య విద్యా బోధకుడు పురుషోత్తం, సబ్ యూనిట్ అధికారి గోపీచంద్, ఎంపీహెచ్‌ఈవో వొబిలిశెట్టి రామకృష్ణ, హెల్త్ విజిటర్ రత్నకుమారి, పట్టణ ఆరోగ్య కేంద్రం సిబ్బంది, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

డోర్నకల్: రాలీ తీస్తున్న వైద్యాధికారి సద్విజ, సిబ్బంది

'డెంగీ' నివారణకు కృషి చేయాలి

డోర్నకల్: డెంగీ వ్యాధి నివారణకు వైద్య సిబ్బంది కృషి చేయాలని డోర్నకల్ పీహెచ్‌సీ వైద్యాధికారి సద్విజ అన్నారు. గురువారం జాతీయ డెంగీ దినోత్సవం సందర్భంగా పీహెచ్‌సీ నుంచి అమ్మపాలెం వరకు రాలీ తీశారు. ఈ సందర్భంగా వైద్యాధికారి మాట్లాడుతూ దోమలు పుట్టకుండా, కుట్టకుండా చర్యలు చేపట్టాలని, ప్రతి ఒక్కరూ ఇంటి పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. కార్యక్రమంలో స్టాఫ్‌నర్స్ జానకీదేవి, లావణ్య, స్వరాజ్యం, సూపర్‌వైజర్లు విజయకుమారి, విజయలక్ష్మి, ప్రమీల, ఏఎన్‌ఎంలు పద్మ, విజయ, రజిత తదితరులు పాల్గొన్నారు.

ముల్కనూర్ పీహెచ్‌సీ ఆధ్వర్యంలో

గార్ల: మండల కేంద్రంలోని ముల్కనూర్ పీహెచ్‌సీ ఆధ్వర్యంలో గురువారం ర్యాలీ నిర్వహించారు. దోమల నివాణతో డెంగీ వ్యాధి నివారించవచ్చన్నారు. కార్యక్రమంలో వైద్యులు పృథ్వీ, నవీన్‌కుమార్, పీడీఎంహెచ్‌వో సక్కుబాయి, సూపర్‌వైజర్లు రాధాకృష్ణ, ఇస్మైయిల్ బేగ్, బుజ్జమ్మ, పద్మ పాల్గ